UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242;** Fax No: **27650366;email: aputf2000@yahoo.com**

**ప్రెస్‌నోట్** తేది: 27.05.2013

# 10వ పీఆర్‌సీ కమీషనర్‌కు యుటియఫ్ ప్రతిపాదనలు

ఈ రోజు 27.05.2013 (సోమవారం)న 10వ పీఆర్‌సీకి సంబంధించిన ప్రతిపాదనలు పీఆర్‌సీ కమీషనర్ పి.కె.అగర్వాల్ గారికి యుటియఫ్ ప్రతినిధి బృందము అందజేయనైనది. ఈ బృందంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ.వెంకటేశ్వరరావు మరియు సీనియర్ నాయకులు సిహెచ్.సుభాష్‌చంద్రబోస్‌గారలున్నారు. కమీషనర్‌గారు రిపోర్టులోని ప్రతి అంశాన్ని శ్రద్ధతో విన్నారు. పీఆర్‌సీ ప్రతిపాదనలు తయారు చేసే సందర్భంలో యుటియఫ్ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

## ముఖ్య ప్రతిపాదనలు

- కనీస వేతనం ₹ 15,000/-
  గరిష్ట వేతనం ₹ 1,41,330/-
- మాస్టర్ స్కేల్ 15000-1,41,330; పే స్కేళ్ల సంఖ్య 32; పే స్కేళ్ళ నిడివి (సగటు) 25.
- కనిష్ట, గరిష్ట వేతనాల నిష్పత్తి **1:9.42** గా ఉండాలి.
- డా॥ ఆక్ర్టాయిడ్ ప్రతిపాదనల ప్రకారం ఈనాటి ధరలను బట్టి చూస్తే కనీస వేతనం ₹ 19647/-గా వుండాలి. కాని 66 సం॥ స్వాతంత్ర్యం తర్వాత కూడ నేటికి 35% మంది పేదరికంలో వున్న స్థితిలో వారి అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కనీస వేతనం ₹ 15000/-కే పరిమితమవుతున్నాము.
- ఫిట్‌మెంట్ **60%**గా కావాలి.

## టీచర్ల పే స్కేల్స్ 4 రకాలుగా వుండాలి

| | ప్రస్తుతం | ప్రతిపాదిత స్కేలు |
|---|---|---|
| ఎస్‌జిటి తత్సమానం | 10900-31550 | 24810-57330 |
| స్కూల్ అసిస్టెంట్ తత్సమానం | 14860-39540 | 33480-77530 |
| యుపి స్కూల్ హెడ్మాష్టర్ | | 35880-82830 |
| హైస్కూల్ హెడ్మాష్టర్ | 18030-43630 | 40980-94730 |

| | |
|---|---|
| - ఇంక్రిమెంట్ రేట్ | 3.5% |
| - స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు | 5 |
| - ఇంటి అద్దె అలవెన్సు గ్రామీణ ప్రాంతాలు | 17% |
| మున్సిపాలిటీలు | 20% |
| జిల్లా కేంద్రాలు | 25% |
| 5 లక్షలపై బడిన జనాభా కల్గిన నగర కార్పోరేషన్ | 30% |
| గ్రేటర్ కార్పోరేషన్ | 35% |

- ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీము 5/10/15/20/25 సం॥లుగా వుండాలి.
- 50 యేళ్ళ పైబడిన వారికి టెస్ట్‌ల నుండి మినహాయింపు ఇవ్వాలి.
- ప్రత్యేక వేతనాలు, భత్యాలు, అడ్వాన్స్‌లు రెట్టింపు చేయాలి.
- ఉపాధ్యాయులకు గృహ నిర్మాణము, విద్య, మోటార్ కార్ / మోటార్ సైకిల్ అడ్వాన్స్‌కు ప్రత్యేక నిధులను కెటాయించాలి.
- ఎల్‌టిసి మొదటి బ్లాక్ పీరియడ్ రాష్ట్రంలో, రెండవ బ్లాక్ పీరియడ్ దేశంలో ఎక్కడికైనా వెళ్ళడానికి అవకాశము కల్పించాలి.
- అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
- కనీస పెన్షన్ ₹ 15,000/- ఇవ్వాలి.
- అంత్యక్రియలకు ₹ 25,000/- ఇవ్వాలి.

* రిటైర్మెంట్ వయస్సు 60 సం॥లకు పెంచాలి.

- కాంట్రాక్ట్, ఔట్స్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలి.

(ఎ.నర్సిరెడ్డి)
అధ్యక్షులు

(ఐ.వెంకటేశ్వరరావు)
ప్రధాన కార్యదర్శి